

ప్రతి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,22 నవంబర్ 2025

8 పేజీలు






## ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోండి

- మత్స్యకారుల జీవనోపాది పెంపుదలకు ప్రభుత్వం కృషి
- 50 వేల పండుగప్ప చేప పిల్లలను సముద్రంలోకి విడుదల
- పాల్గొన్న ఎంపి ఉదయ్, రూరల్ ఎమ్మెల్యే నానాజీ తదితరులు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మత్స్యకారుల సుస్థిర జీవనోపాధిని పెంపొందించేందుకు,మత్స్యవనరులను భవిష్యత్తుతరాలకు అందించే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఅందిస్తున్న తోడ్పాటును మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ రూరల్‌లోని ఫిషింగ్ హార్బర్ జెట్టి నెంబర్ 1లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథులుగా హాజరై 50 వేల పండుగప్ప చేప పిల్లలను సముద్రంలోకి విడుదల చేశారు. అనంతరం కాకినాడ జగన్నాథపురం రాష్ట్ర మత్స్య సాంకేతిక సంస్థ (ఎస్ఐఎఫ్టీ)లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగారాష్ట్రప్రభుత్వ సహకారంతో మొట్టమొదటిగా కాకినాడ జిల్లాలో తమిళనాడు రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ ఆక్వా కల్చర్ నుంచి తీసుకువచ్చిన 50వేలపండుగప్పలు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఫాంపినో, టైగర్ రొయ్య పిల్లలు సముద్రంలో విడుదలచేసేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా కాకినాడ ఫిషింగ్ అర్బన్ ఆధునికరించేందుకు కావలసిన రూ.90కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనద్వారాకల్పిస్తున్న సదుపాయాల ను సద్వినియం చేసుకోవాలని ఎంపీ తెలిపారు.

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో 119 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతంలో 6 కోస్తా మండలాలు, 51 సముద్ర మత్స్యకార గ్రామాలు ఉన్నాయన్నారు.

- తరువాయి 2లో..

## గోదావరిలో చేప-రొయ్య పిల్లల విడుదల

- మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం
- కలెక్టర్ కీర్తి చేకూరి
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం ధవళేశ్వరం కంచర్ల ఘాట్ వద్ద ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిలో 50 లక్షల చేపపిల్లలు, 5లక్షల రొయ్య పిల్లలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి మాట్లాడుతూ, మత్స్యకారకుటుంబాల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని తెలిపారు. చేపల వనరుల పెంపుతోపాటు,లైసెన్స్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయడం

- తరువాయి 2లో..

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందనికాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలను (పీజేఆర్ఎస్) స్వీకరించారు. స్వయంగా అర్జీదారుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహించిప్రజాసమస్యలనుతెలుసుకొనివాటిని పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని, ప్రజాదర్బార్ నిర్వహించి

- తరువాయి 2లో..



## అంగన్వాడీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

- అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లుగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం
- 20 మందికి నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్ల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఇచ్చిన నియామక పత్రాలను రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన అందజేశారు. మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా అప్‌గ్రేడ్ చేశారని

- తరువాయి 2లో..

# ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోండి

**మొదటిపేజీ తరువాయి**

మత్స్యకార దినోత్సవ సందర్భంగా తన దృష్టికి తీసుకువచ్చిన కాకినాడ ఫిషింగ్ హార్బర్‌కు అవసరమైన బేతమెట్రిక్ సర్వేను పూర్తిగా త్వరితగతిన పూర్తి చేయించి కేంద్ర ప్రభుత్వం నుండి హార్బర్ ఆధునికరణకు నిధులు మంజూరుకు అవసరమైన నివేదికను తయారు చేసి, పంపించడం జరుగుతుందన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఇందుకు కాకినాడ జిల్లాలో కూనపాపేట గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియం చేసుకోవాలన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని సూర్యాపేట, హార్బర్ పేట అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు.

కాకినాడ పట్టణం శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 1996లో వచ్చిన భారీ తుఫాను మత్స్యకారులకు కలిగించిన నష్టాన్ని స్వయంగా పరిశీలించిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు ప్రత్యేక సంక్షేమ పథకాల అమలు చేయడం ప్రారంభించారన్నారు. అప్పటినుంచి మత్స్యకారులకు ఫైబర్ బోట్లు అందించడం మొదలుపెట్టారని. 2014-19 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం కాకినాడ పట్టణంలో చాపల మార్కెట్లను ఆధునికరించడంతో ఎంతోమంది మత్స్యకారులు జీవనోపాధి మెరుగుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలలు ఇతర వేట పరికరాలపై 12 నుంచి 5 శాతం జీఎస్టీ రేట్లను తగ్గించడం ద్వారా ఎంతోమంది మత్స్యకారులకు ప్రయోజనం చేకూరిందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా అందించే ఇంజన్లను, వలలు, ఇతర వాహనాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ మత్స్యకారులకు ట్రాన్స్ పాండర్స్‌ను పీఎంఎంఎస్ పథకం కింద ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ ట్రాన్స్ పాండర్స్ తో మత్స్యకారులు సముద్రంలో ఎక్కడ ఉన్నా.. కచ్చితంగా తెలుసు కోవచ్చని, మెడికల్ ఎమర్జెన్సీ, ఫైర్ యాక్సిడెంట్ ఇతర ప్రమాదాలను గుర్తించి సమాచారం అందించేందుకు, సముద్ర జల సరిహద్దులు నావిగేషన్ చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ఇటీవల మత్స్యకారులు తీరం నుండి 200 నాటికల్ మైళ్ళు (340 కిలోమీటర్ల వరకు) చేపల వేట చేసుకొనుటకు అనుమతిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం శుభపరిణామం అన్నారు. కాకినాడ ఎస్ఐఎఫ్టీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అంజలి మాట్లాడుతూ యాంటీబ యోటిక్స్ పరీక్షలకు కాకినాడ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రత్యేక ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదుపాయాన్ని అక్వా రైతులు, ఎక్స్‌పోర్టర్లు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

అనంతరం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్యకార రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన మత్స్యకారులు, హేచరీస్ ప్రతినిధులు, బోటు ఓనర్లు, సొసైటీ యజమానులు, ఆక్వా రైతులు, ఫీడ్ రిపోర్టర్, సొసైటీలు, మత్స్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చేతుల మీదుగా ప్రత్యేక అవార్డులను అందించి, సత్కరించారు.

కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల ప్రెసిడెంట్ బాలసాడి రంగారావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు కె.కరుణాకర్, లావణ్య, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు అనురాధ, రాజేంద్ర రావు, డా. గోపి, నూకరాజు, ఉమామహేశ్వరరావు, శ్రీరామకృష్ణ, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# భిన్న ప్రతిభావంతులు వారి భవిష్యత్తు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం శుక్రవారం సిడబ్ల్యుఎస్ఎన్ మోటివేషన్ మరియు ప్రోత్సహించే నిమిత్తం స్థానిక ప్రముఖ డాక్టర్ ఎన్ సురేష్ (రావుస్ నర్సింగ్ హోమ్)కు చెందిన డాక్టర్ నవోదయ విద్యాలయంలో చదువుతున్న వికలాంగులు మరియు అంగవైకల్యము ఉన్న పిల్లలను ప్రోత్సహించే ఉద్దేశంతో వాళ్లలో ఏ విధమైన నిరాశ నిస్పృహలు లేకుండా చేసే విధంగా వాళ్లకు కూడా మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంది అని డాక్టర్ సురేష్ వాళ్ళని ఎంతో ప్రోత్సహించే మరియు వారిలో భవిష్యత్తు మీద ఆశలు కల్పించే విధంగా మాట్లాడి వాళ్ళ యొక్క లోపాలను ఏ విధంగా అధిగమించాలో చెప్తూ ఆయన అనుభవంతో వాళ్ళందరికీ కూడా మంచి సలహాలు సూచనలు ఇచ్చి ఏ విధంగా చేస్తే ఉజ్వల భవిష్యత్తులో వాళ్లు స్థిర పడగలరో చక్కగా విపులంగా విసిదీకరించారు అని ఆవిద్యాలయ ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి తెలియజేశారు ఈ కార్యక్రమంలో 22 మంది వికలాంగ బాలబాలికలు పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని ఎంత చక్కగా సామాజిక బాధ్యతను తీసుకొని కండక్ట్ చేయడానికి దోహదపడిన స్టాఫ్ నర్స్ బాయమ్మ, ఎస్ యు పి డబ్ల్యు టీచర్ ప్రేమలత మరియు లైబ్రరీ రాజ్యలక్ష్మి ఉన్నారు



# సివిల్స్ ప్రిలిమినరీ & మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

- **దరఖాస్తులు ఆహ్వానం చివరి తేదీ నవంబర్ 25**
- **డిసెంబర్ 5న దరఖాస్తుల స్క్రూట్నీ**
- **బి.శశాంక**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాజమహేంద్రవరం సంచాల కుల వారి ఆదేశాల మేరకు, యూ.పి.యస్.సి నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ పరీక్షలకు అర్హత గల తూర్పుగోదావరి జిల్లా వాసులకు బి.సి.,యస్.సి.,యస్.టి. అభ్యర్థులకు విజయవాడలో ఉచితశిక్షణ అందించబడునని ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, రాజమహేంద్రవరం సంచాలకులు బి. శశాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నవంబర్ 25,2025 తేదీ లోపల రాజమహేంద్రవరం బి.సి.స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించ వలసి ఉంటుందన్నారు. డిసెంబర్ 05, 2025 తేదీన స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు, స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి మెరిట్ ప్రాతిపదికన విజయవాడలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

– ఎంపిక ప్రక్రియ : ఎంపిక రిజర్వేషన్ కొటా ప్రకారం – బి.సి. 66%,యస్.సి.20%, యస్.టి. 14% నిష్పత్తిలో జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు బి.సి.భవన్, గొల్లపూడి, విజయవాడ,ఎన్టీఆర్ జిల్లానందు సంపూర్ణ ఉచితశిక్షణ అందించబడుతుందన్నారు.

–దరఖాస్తుకు అవసరమైన పత్రాలు అభ్యర్థుల బయోడేటా, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల జాబితాలు, కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణపత్రం(తల్లిదండ్రుల వార్షికఆదాయం రూ.1,00,000/– లోపు మాత్రమే), ఆధార్ కార్డు ఫోటోస్టాట్ ప్రతులు,, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు. అభ్యర్థులు పై పత్రాలతో పాటు తమ దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో, సంగీత కళాశాల పక్కన, రాజమహేంద్రవరం కార్యాలయానికి నిర్ణిత సమయంలోగా అందజేయగలరనీ తెలియ చేయడం జరిగింది.

– మరిన్ని వివరాలకు సంప్రదించగల ఫోన్ నెంబర్లు: 9494452267, 9000058102, 7032197288, 93939 34825 అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , నిర్దేశిత తేదీలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## గోదావరిలో చేప-రొయ్య పిల్లల విడుదల

**మొదటిపేజీ తరువాయి**

ద్వారా ప్రతికుటుంబాన్ని ప్రభుత్వ పథకాల పరిధిలోకి తీసుకురావడమే మాలక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 4 వేల మంది వేట వృత్తిలో ఉన్నప్పటికీ, అనేక మంది లైసెన్స్ లేకుండా పని చేస్తుండటాన్ని గుర్తించి, ఈ నెలాఖరులోగా ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలనే దిశగా మత్స్య, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సచివాలయంలో రూ.120 (బోట్, నెట్), రూ.50 (విసురవల) ఫీజుతో లైసెన్స్ దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, లైసెన్స్ పొందినవారికి గ్రూప్ ఇన్సూరెన్స్‌తో పాటు అన్నిపథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. సభాధ్యక్షులు, రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరిమాట్లాడుతూ, భారత దేశంలో చేపల ఉత్పత్తిలో 25.64%,రొయ్యల ఉత్పత్తిలో 75% ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్నదంటే రాష్ట్ర ఆక్వా రంగం ఎంత శక్తివంతంగా ఉందో స్పష్టమవుతోందని తెలిపారు.వ్యవసాయం,ఐటి వంటి రంగాలకు సమాన ప్రాధాన్యంతోఆక్వారంగాన్ని కూడారాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహి స్తోందని, దీని వల్ల రాష్ట్ర జీడీపీ పెరుగడమే కాక ప్రజల ఆర్థికాభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న మార్కెట్ సవాళ్లను తగ్గించేందుకు చేపలకు 20% సైజ్‌కు రూ.530 ధరను నిర్ధారించడం, రొయ్యలకు 20 నుండి 100 కౌంట్ల ధరలు ప్రకటించడం వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో వేటపై ఆధారపడి ఉన్న దాదాపు రెండువేల కుటుంబాల జీవనాధారాన్ని కాపాడేందుకు చేపలు పెరిగే కాలంలో వేట నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలియ చేశారు.

ఈ లోటును భర్తీ చేసేందుకు 80%–%1000 ఎమ్ఎమ్ సైజుల్లో నాణ్యమైన చేపపిల్లలను నదిలో వదలడం ద్వారా వనరులు పెంచడమే కాక 90% సర్వైవల్ రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొంథా తుఫాన్ వంటి విపత్తుల సమయంలో ఆదాయం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించా మన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జేడీ ఫిషరీస్ ఎన్. నిర్మలా కుమారి, మత్స్య కారులు స్థానిక ప్రజా ప్రతినిధులు మండల నాయకులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పండురి అప్పారావు, పుక్కళ్ల రాజు, తలారి మూర్తి, ఎద్ద మహేష్, గుర్రాల వెంకట్రావు, అళ్ల ఆనందరావు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయితీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

ప్రజాసమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగు తుందనిపేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నగరఅధ్యక్షులు మల్లిపూడి వీరు,తుమ్మల రమేష్,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**మొదటిపేజీ తరువాయి**

వారి జీతం రూ.7వేల నుంచి రూ.11,500లకు పెంచడం జరిగిందన్నారు. ఇందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు. నియోజకవర్గంలో 20 మందికి అవకాశం లభించిందన్నారు.మరో నలుగురు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తరువాత అవకాశం లభిస్తుందన్నారు.

కొత్తపేట మండలంలో 10 మంది, రావులపాలెం మండలంలో8మంది, ఆత్రేయపురం మండలంలో ఇద్దరు అంగన్వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్ అయ్యారన్నారు.ఇంతకాలం వారు చిన్నారులకు అందించినసేవలకుగాను ఫలితం లభించిం దన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాలను త్వరగా పూర్తి చేయడానికి కృషిచేస్తున్నామన్నారు. అవసరమైతే స్కూళ్ల భవనాలు ఖాళీగా ఉన్న చోట కేంద్రాలుగా వినియోగించడానికి ఐసీడీఎస్ వారు గుర్తిస్తే వాటికి మరమ్మతులు చేయించి అంగన్వాడీ కేంద్రాలుగా ఐసీడీఎస్ వారికి అప్పగిస్తామన్నారు.

# ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ నిర్మాణానికి రాయితీ



### – ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఇళ్ల రూఫ్‌టాప్‌లో సోలార్ పరికరాలు ఏర్పాటు చేసుకునే వారికి లోన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం అవగాహన కార్యక్రమానికి సంబంధించి విధివిధానాలు ప్రజలకు తెలియజేసే విధంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారులతోవాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుకునే విధంగా రాయితీతో ఇండ్లలో సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకున్నవారికి మూడు విభాగాలుగారాయితీలు పొందవచ్చునన్నారు. ఈ ప్రాంతంలోని గృహాల ఇంటిపై ఒక కిలో వాట్‌కు 120 యూనిట్లు కరెంటు ఉత్పత్తి అవుతుందని,వినియోగదారునికి ప్రస్తుతం వస్తున్న బిల్లువెయ్యి రూపాయలు ఉంటుందని, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకున్న తర్వాత సుమారు 338 రూపాయలు బిల్లు వస్తుందని వివరించారు. ఒక సంవత్సరానికి సుమారు 8 వేలు రూపాయలు ఆదా అవుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఒక వాట్ కరెంట్‌కి ప్రభుత్వ రాయితీ 30 వేల రూపాయలు వస్తుందన్నారు. అదేవిదంగా రెండు కిలోవాట్లకు 240 యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవుతుందని, వినియోగదారునికి వస్తున్న కరెంటు బిల్లు ప్రస్తుతం ఉదాహరణకు 2వేలు అనుకుంటే సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు తర్వాత వచ్చే బిల్లు తక్కువ ఉంటుందని, ఒక సంవత్సరానికి 20వేల రూపాయలు కరెంటు సోలార్ వలన ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వ రాయితీ 60 వేల రూపాయలు వస్తుందన్నారు, మూడు కిలో వాట్ల సోలార్ రూఫ్‌టాప్‌కు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అదేవిధంగా వినియోగదారునికి ప్రస్తుతం వస్తున్న కరెంట్ బిల్లు ఉదాహరణకు 3,000 రూపాయలు అనుకుంటే సోలార్ ఏర్పాటు చేసిన తర్వాత వచ్చే బిల్లు 293 రూపాయలు అని, అదేవిధంగా ఒక సంవత్సరానికి 32 వేల 400 రూపాయలు కరెంటు వలన ఆదా అవుతుందని, అదేవిధంగా ప్రభుత్వ రాయితీ 78,000 రూపాయలు వస్తుందన్నారు. ఒకసారి రూఫ్‌టాప్ నిర్మించుకుంటే 20 సంవత్సరాల వరకు ఇంటికి అవసరమైన విద్యుత్తు వినియోగించుకోవడంతోపాటు విద్యుత్ వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్తును విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా తిరిగి ఆదాయం పొందవచ్చునన్నారు. ప్రతీ గృహ వినియోగదారుడు జీరో కరెంట్ బిల్లు చేసుకోవాలని, అదేవిధంగాఈపథకంగృహ వినియోగదారు లకు మాత్రమేనని ఆయన అన్నారు. ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.రమణ, డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జునరావు, ఏఈలు శ్రీనివాసరావు, షాలెం రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో ఘనంగా ముగిసిన కార్తీక మాసం చివరి రోజు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో కార్తీకమాసం ఆఖరి రోజు ఘనంగా ముగిసింది.

ఈ మాసమంతా గ్రామంలో ఉన్న భక్తులు వేకువ జామునే మేల్కొని, స్నానమాచరించి, అఖండ జ్యోతి తో గ్రామమంతా తిరిగి నగర సంకీర్తన చేస్తారు. ఈ నగర సంకీర్తన ఆయా ఆలయాల భజన గురువులచే భక్తిశ్రద్ధలతో,శివనామ స్మరణలతో, భక్తి కీర్తనలు పాడుతూ భజనలు చేయుచు పండుగ వాతావరణం లా గ్రామమంతా తిరుగుతారు. బాజా భజంత్రీలు, బాణాసంచా కాల్పులతో, తీన్మార్ డప్పులతో, కోలాటాలతో, పువ్వుల పల్లకిపై స్వామివారిని ఊరేగిస్తారు. మల్లేపల్లి కొత్తూరు రామాలయం వద్ద ఉప్పలపాడు గ్రామానికి చెందిన రామకుర్తి సత్తిబాబు గురువు కి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమశివునికి అత్యంత ప్రీతికరమైన మాసం





కార్తీక మాసం అన్నారు. తొలి రోజు లా ఆఖరి రోజు కూడా భక్తులు ప్రాధాన్యతను ఇస్తారు అన్నారు. అనంతరం గ్రామంలో అన్న సమారాధనలు జరిపించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు చింతా అరుణ కుమార్ శర్మ, వినయ్ శర్మ, రావిపాటి వెంకట్రావు,గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను, జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల ప్రోగ్రాం కమిటీ సభ్యులు రామకుర్తి నరసింహ, తోలేటి సూర్యనారాయణ,సొసైటీ డైరెక్టర్ వెలిది సుబ్రహ్మణ్యం, అడబాల గంగారావు, సూరిబాబు, పడాల శ్రీను, నీలం దుర్గారావు, ఉనమంట్ల వెంకటేశులు, శ్రీను, త్రిమూర్తులు, వెలిది పెద్దకాపు, చిన్నోడు రావిపాటి తాతీలు, నర్రం శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**పెరవలి, మేజర్ న్యూస్ :** కోవ్వూరు సబ్ డివిజన్‌కు చెందిన డి.ఎస్.పి జి. దేవకుమార్ పర్యవేక్షణలో కోవ్వూరు శక్తి టీమ్ పెరవలి మండలం కానూరు గ్రామం లో హై స్కూల్ విద్యార్థులకు మరియు కాకరపర్రు జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, 112 కాల్స్, శక్తి యాప్, సైబర్ మోసాలు మరియు ఇతర రకాల నేరాల గురించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 150 మంది బాలికలు, అధ్యాపకులు మరియు శక్తి టీమ్ సభ్యులు హాజరయ్యారు. పెరవలి ఎస్ఐ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెరవలి పోలీస్ వారు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రంథపఠనంతో విద్యార్థులకు మనోవికాసం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** గ్రంథపఠనం విద్యార్థుల మనోవికాసానికి దోహద పడుతుందని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ విద్యార్థులకు ఉద్బోధించారు. స్థానిక గ్రంథాలయం నందు58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం గ్రంథాలయ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.వి,సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తన బాల్యంలో ఎక్కువగా ఆటలకు ప్రాధాన్యత ఇస్తుండేవాడినని,అయితే తన తల్లి ఆటలతో పాటు పుస్తకాలను కూడా చదవాలని సూచిస్తూ బారిష్టర్ పార్వతీశం పుస్తకాన్ని ఇస్తే ఆ పుస్తకాన్ని చదివేవాడినని గుర్తు చేసుకున్నారు. ఆ పుస్తకం ద్వారా ఎన్నో మంచి విషయాలను తెలుసు కున్నానని ఆయన మధుర జ్ఞాపకాలను నమరువేసుకున్నారు. విద్యార్థులంతా పుస్తకాలను చదవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం చిత్రలేఖనం,వ్యాసరచన, పాటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్.వీరన్న,రోటరీ క్లబ్ జాయింట్ సెక్రెటరీ కూచి మంచి సుధాకర్,రిటైర్డ్ లైబ్రేరియన్ చామకూర నాగేశ్వరరావు తదితరులు ఆర్డీవో శ్రీకర్ ను దుస్సాలువా, పూలమాలల వేసి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట తహశీల్దార్ వై.రాంబాబు,వీఆర్వో వీరేంద్ర,ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం,కె.శ్రీనివాస్, కుసుమ అనూష,లలిత తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెద్దు కళాకారులను ఆదరించండి

### –సమాజ హితం కోరుకునే గంగిరెద్దు కళను బ్రతికించి భావితరాలకు అందించే బాధ్యత తీసుకోండి



**పెరవలి, మేజర్ న్యూస్ :** గంగిరెద్దు కళాకారులను ఆదరించండి సమాజ హితం కోరుకునే గంగిరెద్దు కళను బ్రతికించి భావితరాలకు అందించే బాధ్యత తీసుకోండి అని పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం అధ్యక్షులు సలాది ఉదయ భాస్కరరావు కోరారు. పశువులను, ఎద్దులను మేపలేక కబేలాలకు తరలిస్తున్న ప్రస్తుత రోజుల్లో గంగిరెద్దు కళాకారులు వాటికి తర్ఫీదు ఇచ్చి వాటిని పోషించడమే కాకుండా గంగిరెద్దు కళను బతికిస్తున్నారని ఆయన అన్నారు. నవంబర్ 21వ తేదీ శుక్రవారం మేజర్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామాలలో పల్లెలలో ఇంటింటికి తిరిగి చక్కగా అలంకరించిన గిత్తలు, ఎద్దులను గంగిరెద్దు బృందాలు పేద ధనిక తారతమ్య బేధం లేకుండా అందరి ఇంటికి తీసుకుని వెళ్తారు. ప్రతి ఇంటిముందు గంగిరెద్దు తో విన్యాసాల చేయిస్తూ ఇంటింటికి తిరుగుతారు ఇంట్లో అందరూ ధన ధాన్యాలతో ఆరోగ్యంతో ఉండాలని భగవంతుని కోరుతూ గంగిరెద్దుతో విన్యాసాలు చేయిస్తారు. గంగిరెద్దు బృందాలు ఉత్తి చేతులతో వెళ్లిపోతే ఆ ఊరికి అరిష్టమంటారు పెద్దలు. అందుకే గ్రామాల్లో గంగిరెడ్డి బృందాలు వస్తున్నారు అంటే యజమానులు, పిల్లలు గుమ్మాలలో ధాన్యంతో బియ్యంతో, పళ్ళతో, పాత బట్టలతో సిద్ధంగా ఉంటారు. గంగిరెద్దు బృందం కళాకారులు వస్తే ఎన్ని పనులు ఉన్నా ఇంటి ముందుకు వచ్చి వారిని ఆదరించండి బియ్యం, పాత బట్టలు అందించండి మన పూర్వీకులు నెలకొల్పిన సాంప్రదాయాన్ని బతికించండి అన్నారు. గంగిరెద్దు కళను నమ్ముకున్న కళాకారులను బ్రతికించండి అని కోరారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# జెఎన్టీయుకెలో "ఫార్మా ఫ్యూజన్ 2కె25"





కాకినాడ,మేజర్‌న్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జెఎన్టీయుకె), స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీస్ – ఐఎస్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఫార్మా ఫ్యూజన్ 2కె25" దినోత్సవం నేడు విశేషంగా ప్రారంభమైంది. నవంబర్ 21 మరియు 22 తేదీల్లో జరుగుతున్న ఈ వేడుక ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ, విజ్ఞానం, పరిశోధనా మనోభావం మరియు సృజనాత్మకతను వెలుగులోనికి తెచ్చే వేదికగా నిలుస్తోంది. మొత్తం 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్టీయుకె వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. అనంతరం ముఖ్య అతిథులు వివిధ ఫార్మా మరియు ఇన్నోవేషన్ స్టాల్స్‌ను ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలను అభినందించారు. విశిష్ట అతిథులుగా ఓఎస్‌డి ప్రొఫెసర్ డి.కోటేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ వి.కృష్ణ మోహన్, ఐఎస్‌టీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.టి.కృష్ణ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.భవాని పాల్గొని తమ సూచనలు, ఆశయాలను వ్యక్తం చేశారు.కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలబెట్టేందుకు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా మైసూర్ జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్, ప్రో-ఛాన్సలర్ మరియు మాజీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ బి.సురేష్ వర్చువల్‌గా పాల్గొని "ఫార్మసీ రంగంలో కృత్రిమ మేధస్సు పాత్ర" అనే అంశంపై విలువైన ప్రసంగం అందించారు. ఫార్మా పరిశోధన, ఔషధ ఆవిష్కరణ (డ్రగ్ డిస్కవరీ), క్లినికల్ డేటా విశ్లేషణ (క్లినికల్ డేటా అనాలిటిక్స్) మరియు రోగి-కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ (పేషెంట్-సెంట్రిక్ హెల్త్‌కేర్) లో కృత్రిమ మేధస్సు మార్గదర్శక మార్పులు తీసుకువస్తుందని ఆయన తన ప్రసంగంలో వివరించారు. అదనంగా, ఆంధ్రా యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.గిరిజా శంకర్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి డి. నాగమణి గారు తమ అనుభవాలను పంచుకున్నారు.రెండవ రోజు లైఫ్ ట్రాన్స్ఫార్మింగ్ ఎడ్యుకేషన్ నిపుణులు డాక్టర్ వై.మోహన్ రావు, లైఫస్ ఫార్మాస్యూటికల్స్ ప్లాంట్ హెడ్ ఎస్.లక్ష్మీనారాయణన్, జనరల్ మేనేజర్ ఎమ్.వేణుగోపాల్, సత్య స్కాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటరమణ తమ అనుభవాలను పంచుకోబోతున్నారు. ఫార్మా ఫ్యూజన్ 2కె25 లో భాగంగా పేపర్ ప్రెజెంటేషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, టెక్నికల్ కాంటెస్ట్స్, అలాగే విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే కల్చరల్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహించబడుతున్నాయి. అదేవిధంగా, 10 అనుబంధ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొనడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మద్దతు అందించిన స్పాన్సర్ సంస్థలు ఐవీ ఓవర్సీస్, మాస్టర్స్ వీసా, సత్య స్కాన్స్ & డయాగ్నొస్టిక్స్, హోటల్ ఎస్‌వీఎన్ గ్రాండ్ వారందరికీ నిర్వాహక కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

# సుబ్రహ్మణ్యేశ్వర షష్టి తీర్థ మహోత్సవ ఏర్పాట్లు



**అమలాపురం,మేజర్‌న్యూస్** : అమలాపురంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం షష్టి తీర్థ మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటి ఏర్పాట్లు పూర్తి చేసారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఈనెల 25 నుండి 30 వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు చైర్మన్ పేరూరు విజయలక్ష్మి, ఆలయ ఈవో ఆర్.శ్రీనివాస్ తెలిపారు. 25వ తేదీ ప్రధాన ఉత్సవాల అంకరార్పణతో రథోత్సవం జరగనున్నట్లు వారు తెలిపారు.

అదే రోజు రాత్రి కళ్యాణం నిర్వహిస్తామని అనంతరం స్వామివారి దర్శనాలకు అనుమతించినట్లు చెప్పారు. పదివేల మంది భక్తులు వస్తారని అంచనా వేసి భద్రత పారిశుధ్య ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు చెప్పారు. ఈ సమావేశంలో తిక్కిరెడ్డి నేతాజీ, ముంగండ సుబ్బారావు, గటి ప్రసాద్, చిట్టూరి రాజేశ్వరితోబాటు పలువురు పాల్గొన్నారు.

# అర్జున్..నీ సేవలు అజరామరం..



**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా పోలీసు విభాగంలో విశ్వాసపాత్రంగా విధులు నిర్వహించిన స్నిఫర్ డాగ్ "అర్జున్" (మగ,లాబ్రాడర్) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మరణించింది. జిల్లా ఎస్పీ జీ.బిందు మాధవ్ వ్యక్తిగతంగా హాజరై మరణానంతర కార్యక్రమాల్లో పాల్గొని, అర్జున్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. అర్జున్..నీ సేవలు అజరామరం అని కొనియాడారు. అర్జున్ 26-12-2012న జన్మించగా, దాదాపు 13 సంవత్సరాలపాటు పోలీసుశాఖలో పనిచేసి గత ఏడాది మే 17న విధుల నుండి పదవీ విరమణ చేసింది. రిటైర్మెంట్ అనంతరం కూడా యూనిట్ పర్యవేక్షణలో ప్రేమతో, శ్రద్ధతో పోలీసు సంరక్షణలో ఉంది. యూనిట్‌లో పనిచేసిన కాలమంతా అత్యున్నత నిబద్ధత, అలర్ట్‌నెస్, క్రమశిక్షణ ప్రదర్శించింది.వివిధ ఆపరేషన్‌లలో, శోధన కార్యక్రమాలలో, ప్రమాద నివారణ విధుల్లో సమర్థంగా పాల్గొంది. తన ప్రత్యేకమైన స్నిఫింగ్ సామర్థ్యం ద్వారా యూనిట్ కార్యకలాపాలకు ముఖ్యమైన సహకారం అందించింది. దాదాపు 13 ఏళ్లపాటు పోలీసు విభాగానికి చేసిన సేవలు అపూర్వమైనవి, అమూల్యమైనవి. రిటైర్మెంట్ తర్వాత కూడా యూనిట్‌కు అభిన్న భాగంగా కొనసాగుతూ, అందరి ప్రేమ, ఆదరణను అందుకుంది. స్నిఫర్ డాగ్ అర్జున్ మరణం యూనిట్‌కు పూరించలేని లోటని జిల్లా ఎస్పీ, ఇతర అధికారులు విచారం వ్యక్తం చేశారు.

ఇది కేవలం సేవా శునకం మాత్రమే కాదని, యూనిట్‌కు కుటుంబ సభ్యునిలా మమేకమై ఉండేదన్నారు. విశ్వాసం, సేవా స్ఫూర్తి, పనితనం యూనిట్ చరిత్రలో ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలుస్తాయని ఎస్పీ జీ. బిందు మాధవ్ ప్రత్యేకంగా హాజరై అర్జున్‌కు గౌరవపూర్వక నివాళులు అర్పించారు. అర్జున్ చేసిన సేవలు పోలీసు విభాగానికి అమూల్యమైనవని పేర్కొన్నారు. దాని సేవలను గుర్తుచేసుకుంటూ, యూనిట్ దానిని ఎప్పటికీ మరిచిపోదని తెలిపారు. మొత్తం పోలీసు యూనిట్ తరఫున స్నిఫర్ డాగ్ అర్జున్‌కు హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గౌరవ లాంఛనాలతో ఖననం చేశారు.

# కొండపల్లిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని కొండపల్లి గ్రామంలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డి అన్ని పంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, గ్రీన్ గార్డ్స్, సర్పంచ్ లు వార్డ్ మెంబెర్స్, ఈ వో ప్రెసిడెంట్ ఎస్ హెచ్ జి లీడర్స్ పాల్గొన్నారు.

# యర్రవరం గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:**యర్రవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీఓ రామరాజు వర్మ,ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్‌లో భాగంగా తీమ్5- క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, అభివృద్ధి అధికారి రవికుమార్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం నిర్వహించిన ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, క్లాప్ మిత్రాలు, విఓలు పలువురు నాయకులు ముందుగా వందేమాతర గీతం ఆలపించారు. అనంతరం మండల వ్యాప్తంగా వచ్చిన గ్రీన్ అంబాసిడర్‌లతో గ్రామంలో పలు ప్రాంతాలలో జీరో వేస్ట్ సేకరణ కార్యక్రమం చేపట్టారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఎంపీడీఓ ,డిప్యూటీ ఎంపీడీఓ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏలేశ్వరం వెలుగు కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్ (పారిశుధ్య కార్మికులు) కు శిక్షణా తరగతులకు నిర్వహించనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు గంగిరెడ్ల మణికంఠ, బండారు సూరిబాబు పంచాయతీ అభివృద్ధి అధికారులు,ఆర్‌వీరబాబు, వివోలు పారిశుధ్యకార్మికులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధికి బాటలు వేద్దాం

## - ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, మేజర్ న్యూస్** : టూరిజానికి కోనసీమ ఆయువపట్టు. అందులో అమలాపురం నియోజకవర్గం అన్ని విధాల అనుకూలం అని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని విజయవాడ, ఆటో నగర్‌లో ఉన్న టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కలిసిన ఆయన అంబేద్కర్ కోనసీమలో వున్న టూరిజంపై వివరించారు. ఎస్.యానాం సంక్రాంతి బీచ్ ఫెస్టివల్‌కు నిధులు మంజూరు చేయాలనీ, అలాగే అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో రివర్ టూరిజం, బీచ్ టూరిజంల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు నిర్మించాలని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు. ఈ నెల 25వ తేదీన అమలాపురం సందర్శించి అన్ని విధాలా టూరిజం అభివృద్ధికి సహకరిస్తాను అని శాసనసభ్యులకు ఆయన హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు భరద్వాజచే స్కాలర్‌షిప్‌ల పంపిణీ



కాకినాడ, మేజర్ న్యూస్ : భరద్వాజ సేవా సంఘం వార్షిక జనరల్ బాడీ మీటింగ్‌లో విద్యార్థులకు ఉపకార వేతనాలను సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అమలాపురం పివిసి ఇంజనీరింగ్ కాలేజీలో కేశప్రగడ శ్రావ్య, ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజీలో బాలాంతరపు సాయి దత్త ఆశ్రిత్, ఐడియల్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న వక్కలంక సౌమ్య, పైడా పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న తురగా లక్ష్మీప్రసన్న లకు పదివేల రూపాయలు చొప్పున ఉపకార వేతనాల తాలూకు చెక్కులను పంపిణీ చేశారు.

భరద్వాజ సేవా సంఘం వార్షిక జనరల్ బాడీ మీటింగ్ వేద వనంలో అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సభ్యులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మంజులూరి విశ్వేశ్వర రావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన తెలివైన విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో స్కాలర్షిప్లను అందిస్తున్నామని చెప్పారు. విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నదే తమ సంఘ ఆశయమని చెప్పారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ రానున్నతరానికి హిందూ ధర్మము వాటి ప్రయోజనాలను పరిచయం చేయాలన్న దే తమ ప్రధాన లక్ష్యం అన్నారు. పండితులను సత్కరించడం, పేద బ్రాహ్మణులకు స్వయంపాక రూపంలో సహాయం చేయడం వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ హైందవ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామని చెప్పేరు. పర్వదినాలలో వాటి ప్రాశస్తంపై పిల్లల్లో అవగాహన కల్పించేందుకు వివిధ పోటీలను పాఠశాల స్థాయిలో నిర్వహించాలన్న ఆలోచన ఉన్నదని ముంజలూరి విశ్వేశ్వరరావు చెప్పారు. కార్తీకమాస సందర్భంగా ప్రముఖ దేవాలయాల్లో డాక్టర్ ఐ.వి.రావు సహకారంతో విశేష అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. కార్తీక మాసం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వన సమారాధన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించడమే కాక గోపూజ, ధాత్రి పూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రముఖ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు నిర్వహించాలన్నదే తమ భరద్వాజ సేవాసంగా లక్ష్యమన్నారు. త్వరలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని వినూత్నరీతిలో నిర్వహించాలన్న ఆలోచన ఉన్నట్లు మంజులూరి విశ్వేశ్వరరావు ప్రకటించారు. ఇస్కాన్ కాకినాడ సెంటర్ ప్రతినిధి శ్రీధర్ దాస్ ప్రభుజి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.

కార్యక్రమంలో కోశాధికారి రంగాభట్ల శ్రీనివాసరావు, ఆదిత్య శర్మ, అయ్యగారి వెంకటేష్, చాగంటి నాగేశ్వరరావు, సాగర్, మండలిక శాస్త్రి, వద్దిపర్తి మురళీరావు, డాక్టర్ వాడ్రేవురవి,సీతారాం, దంటు భాస్కరరావు, కందాలం రవీంద్రనాథ్, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలి-ఎంపీపీ గొల్లపల్లి




ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచించారు.ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సమమేకమై పనిచేస్తే మరింత పురోగతిని సాధించవచ్చున్నారు. అలాగే ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నందు సమగ్ర బాల పరిరక్షణ పథకం లో భాగంగా, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నవంబర్ నెలనందు దత్తత పై అవగాహన చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవడంలో ప్రతీ ఒక్కరూ మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోకుండా చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకుంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ నెల అంతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్య లక్ష్మీ లక్ష్మణరావు, సాదే లోవ రాజు,ఎంపీడీఓ రవికుమార్ వర్మ, ఈఓలు సూర్యకుమారి,చక్రావేణి, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**-ప్రిన్సిపల్ వేధింపులే కారణం అంటున్న బంధువులు**

**-మెట్ల పైనుంచి జారిపోయి పడిపోయిందంటున్న స్కూల్ యాజమాన్యం**

**-సిసి ఫుటేజ్ బయటి పెట్టాలని డిమాండ్ చేస్తున్న ఎస్ఎఫ్ఐ**



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** జగ్గంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని హాస్టల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన 14 సంవత్సరాలు గల విద్యార్థిని పదవ తరగతి చదువుతుంది.అయితే హాస్టల్లో నవంబర్ 14వ తేదీన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ వేధింపులకు గురి చేయడంతో మా అమ్మాయి భయభ్రాంతులకు గురై ఆత్మహత్యా యత్నం చేసుకున్నట్లుగా బందువులు ఆరోపణ ఆరోపిస్తున్నారు.కాకినాడ జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేసి,బాధ్యులపైచర్యలు తీసుకోవాలంటూ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.అయితే ప్రస్తుతం ఆ విద్యార్థినికి రెండు కాళ్లు, వెన్నుపూస, తలకు బలమైన గాయం రావడం వలన కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే విద్యార్థిని మెట్లపై నుంచి పడిపోయినట్టుగా స్కూల్ యాజమాన్యం అంటున్నారు.సీసీ ఫుటేజ్‌ను బయట పెట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు.

సమాచారం తెలుసుకున్న జగ్గంపేట తాసిల్దార్ జేవియర్ రమేష్, జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, హాస్టల్ కు చేరుకుని ప్రిన్సిపాల్, సిబ్బంది వద్ద నుంచి వివరాలు తెలుసుకున్నారు.. ఈ ఘటనకు బాధ్యులైన ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని ఇటువంటి ఘటనలు పునరావడం కాకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు.

## క్లాప్ మిత్రాల శిక్షణా తరగతులలో పాల్గొన్న అధికారులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, జి.రాగంపేట గ్రామంలో చెత్త సంపద కేంద్రం వద్ద క్లాప్ మిత్రలకు శుక్రవారం శిక్షణా తరగతులు సర్పంచ్ బుంగా శేఖర్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, జి.వి.శేఖర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ క్లాప్‌మిత్రలు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని, తడిచెత్త, పొడిచెత్త సేకరణపై అవగాహన కలిగి ఉండాలని, మెరుగైన పారిశుద్యం నిర్వహించడం కోసం కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దూసర్లపూడి యేసుబాబు, సాంబత్తుల వెంకటేష్, అడపా వెంకటేశ్వరరావు, గాడి బాబూరావు, డిఆర్‌సి టీమ్ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ డి.సూర్యనారాయణ రెడ్డి, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది వజ్రపు నాగేశ్వరరావు, క్లాప్‌మిత్రలు పాల్గొన్నారు.

## వెండి జటాజూటంతో భీమేశ్వర స్వామి



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** పంచారామ క్షేత్రం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస మహా పర్వదినాలు పోలి పాడ్యమి పురస్కరించుకుని భీమేశ్వర స్వామి వారిని వెండి జటాజూటంతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే ఆలయ ఆవరణ అంతా పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో వీర భద్రుని సంబరం, కోలాట నృత్యాలు భక్తులను అలరించాయి.. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండిభక్తులుపెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం ఆద్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాష్ట్ర జేఏసీ మీటింగ్‌కు ఎమ్మెల్యే నల్లమిల్లికి ఆహ్వానం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాజమండ్రి జిఎస్ ఎన్ఎల్ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పటల్ నందు నిర్వహించే రాష్ట్ర పిఎంపి, ఆర్.ఎం.పి, జేఏసీ మీటింగుకు,ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా,ఆత్మీయ సమావేశానికి హాజరుకావాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి జేఏసీ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 29వ తేదీన రాజమండ్రి జిఎస్ ఎన్.ఎల్ మెడికల్ కాలేజీ నందు రాష్ట్రస్థాయి పిఎంపి, ఆర్.ఎం.పి ల జేఏసీ మీటింగు నిర్వహించడం జరుగుతుందని, ఆ సమావేశానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆహ్వానించడం జరిగిందని జేఏసీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి ఎం పి అధ్యక్షులు కోన సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు నవుడు వెంకటరమణ, మరియు అనపర్తి బిక్కవోలు మండలాల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి ద్వారంపూడి సాయి రామారెడ్డి, డిఎం వెంకటపతి రాజు, పి బాలసుబ్రమణ్యం ఎన్ఎస్ చలం, తదితర పిఎంపి సభ్యులు పాల్గొన్నారు

# రైతు బంధు కాదు...రైతుల పట్ల రాబందు అయ్యారు కూటమి ప్రభుత్వం



**- వరుస తుఫాన్లతో అన్నదాత ఆక్రందన..**
**- వ్యవసాయం దండగ అన్న తీరుతోనే చంద్రబాబు**
**- పంట బీమా లేదు, ఇన్పుట్ సబ్సిడీ లేదు..**

**కాకినాడ, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం లో అన్నదాత ఆవేదన అగమ్యగొచరంగా మారిందని ఆరోపించారు వైసిపి మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయం పై ముందు చూపు లేని చంద్రబాబు వ్యవసాయం దండగ అన్న వ్యాఖ్యలకే ఇప్పటికి కట్టుబడి ఉన్నట్టు అయన వ్యవహారం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసిన రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడటానికి కారణం ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలేనని మండుపడ్డారు.. జనానికి అన్నం పెట్టే రైతు కంట నీరు రావడం అరిష్టమని చంద్రబాబు గ్రహించాలన్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతులు సాగు చేయలేని పరిస్థితి దాపురించిదని అగ్రహం వ్యక్తం చేశారు.. పంట బీమా చెల్లించకుండా కాలయాపన చేయడం వల్ల రాష్ట్రంలో మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులు వెన్ను విరిచినట్టు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పెట్టుబడి సాయం అందించలేని ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు.. రాష్ట్రంలో విపత్తు సంభవిస్తే విహంగ వీక్షణం మానుకుని వాస్తవ పరిస్థితులను అంచనా వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో పొగాకు, మిర్చి, మామిడి, ఉల్లి రైతులు ఇలా చెప్పుకుంటూ పోతే ఏ రైతు సంతోషంగా లేరన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ధరల స్థిరీకరణకు 3 వేల కోట్లు కేటాయించిన విషయం గుర్తు చేసిన నాగమణి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని తెలిపారు. మూడు పంటలు పండే అమరావతి భూములను రాజధాని నిర్మాణం అంటూ మోసం చేసారని మండిపడ్డారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు నాగమణి.

## ఎపిఎన్‌జిజివో అమలాపురం యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు




**అమలాపురం, మేజర్ న్యూస్** : ఏపీఎన్‌జిజిఒ అసోసియేషన్ అమలాపురం తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. కోనసీమ జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వరరావు, ఎలక్షన్ అధికారులుగా డి.ఎస్.ఎన్.సుబ్రమణ్యం, ఐ.ప్రతాప్ రాజ్ సమక్షంలో కాటన్ అతిధి గృహంలో జరిగింది. అమలాపురం తాలూకా యూనిట్ అధ్యక్షునిగా నిమ్మకాయల శ్రీనువాసరావు, అసోసియేటెడ్ ప్రెసిడెంటె ఎజి మహాదశ శ్రీనివాసరావు, సెక్రెటరీగా పి.కోదండరామయ్య, ట్రెజరర్ డీ.పృధ్వీరాజ్, సంఘ కార్యవర్గ సభ్యులుగా డి.రామకృష్ణ, డి.శ్రీనివాసరావు లు ఎన్నిక అయినట్టు ఎలక్షన్ అధికారి ప్రకటించారు.

## కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కే.శ్రీనివాస్‌కు నూతన బాధ్యతలు



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కే.శ్రీనివాస్‌ను జీఎస్‌డబ్ల్యూఎస్ (గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ) అదనపు కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనలో విశేష అనుభవం ఉన్న శ్రీనివాస్‌ను ఈ కీలక పదవికి నియమించడం ద్వారా జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం పనితీరులో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

అదనపు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న కె.శ్రీనివాస్ త్వరలోనే విభాగ కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించాలని నిర్ణయించారు. సేవల అందుబాటు పెంపు, ప్రజా పరిష్కార వ్యవస్థ, పరిపాలన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విభాగ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, సేవల నాణ్యత పెరగేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, అధికారులు జి ఎస్ డబ్ల్యూ ఎస్ అదనపు కమిషనర్‌గా నియమితులైన కె.శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ బహిష్కరణపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : గ్రామ బహిష్కరణతో పాటు క్వారీ వల్ల జరుగుతున్న నష్టంపై పాడేరు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్టు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్‌లో రంపచోడవరం మండలం నర్సాపురం మెటల్ క్వారీ వలన నరసాపురం, దిరిసినపల్లి గ్రామాలకు జరుగుతున్న నష్టాలపైన, క్వారీ వల్ల నష్టపోతున్న సమస్యను రంపచోడవరం ఐటిడిఎ పిఓ కు ఫిర్యాదు చేసినందున, క్వారీ నిర్వాహకులతో కుమ్మక్కైన కొంతమంది దిరిసినపల్లి గ్రామస్తులు కక్షపూరితంగా బల్లెం గంగాభవానీ, వారి కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసిన సంఘటనపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలియజేశారు. బినామీలు పేరుతో క్వారీని నిర్వహిస్తున్న నాన్ ట్రైబల్స్ ఆదివాసులు వారి సమస్యలు చెప్పకుండా ఉండేందుకు కొంతమందిని వశపరచుకుని మందుకు, డబ్బుకు లోబరిచి క్వారీ వల్ల జరుగుతున్న నష్టాన్ని బయటకి తెలియకుండా కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగానే నష్టపోతున్న కుటుంబాలు రంపచోడవరం ఐటీడీఏ పీఓ ఆఫీసులో ఫిర్యాదు చేసినందుకు చట్టవిరుద్ధంగా ఒక కుటుంబాన్ని దిరిసినపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రామ బహిష్కరణ చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి క్వారీ నిర్వహణపై చర్యలు తీసుకోవాలని, నష్టపోతున్న దిరిసినపల్లి, నరసాపురం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని, గ్రామ బహిష్కరణకు గురైన కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ బాధితులు పక్షాన గత ఎనిమిది నెలల నుండి పోరాటం చేస్తుందని స్థానిక అధికారులు మైనింగ్ డిపార్ట్మెంట్ వారు క్వారీ నిర్వహకులతో రహస్య ఒప్పందలు చేసుకుంటూ నష్టపోతున్న ప్రజలకు అన్యాయం చేస్తూ వస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ విషయంపై అధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, బల్లెం గంగా భవానీ, పొడియం అరుణ కుమారి పాల్గొన్నారు.

## సత్యసాయి మహాప్రసాదంగా ఆత్రేయపురం పూతరేకులు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : భగవాన్ సత్య సాయి శతజయంతి మహెూత్సవలకు మహా ప్రసాదముగా ఆత్రేయపురం నేతి పూతరేకులు వాహనాన్ని శుక్రవారం ఆత్రేయపురంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు జెండాఊపి ప్రాంభించారు.పూర్వపు తూర్పు గోదావరి జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల వారి సౌజన్యంతో ఆత్రేయపురం ఫికానా ఫుడ్స్ వారితో తయారుచేయించి వాహనంలో పుట్టపర్తి తరలించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 100వ పుట్టినరోజు నవంబర్ 23న స్వామివారి మహప్రసాదంగా పూతరేకు పుట్టిల్లు ఆత్రేయపురం గ్రామం నుండి ఫికానా ఫుడ్స్ తయారుచేసిన ఆత్రేయపురం పూతరేకులు వాహనంలో ఎగుమతి చేశారు. ఫికానా ఫుడ్స్ ప్రోప్రయటర్ గాదిరాజు ప్రసాదరాజు నివాసం వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు గంటా హనుమంతరావు,సాయిరాం, కాటికనేని రామకృష్ణారావు, చేకూరి రమేష్, సుబ్బరాజు, దండు బాబు, ముదునూరు శ్రీనివాసరాజు, గోల్లెంక సుబ్బాబు, గుంటూరు ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి

**- సానా సతీష్ బాబు కార్యాలయంలో 6 మందికి రూ.12.81 లక్షల చెక్కుల పంపిణీ**



**కాకినాడ,మేజర్‌న్యూస్** : పేద కుటుంబాలు వైద్య చికిత్స ఖర్చులతో ఇబ్బంది పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎం ఆర్ఎఫ్) పెద్ద సహాయంగా మారుతోందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం సిబ్బంది తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో, సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.12.81 లక్షల విలువ కలిగిన చెక్కులను మొత్తం 6 మంది లబ్ధిదారులకు అందజేశారు. కాకినాడ, కాకినాడ రూరల్, పిఠాపురం ప్రాంతాలకు చెందిన కుటుంబాలు ఈ సహాయాన్ని పొందాయి. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కోసం వచ్చే ప్రతి దరఖాస్తుపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వెంటనే స్పందించి, అర్హులైన వారికి త్వరగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో అరిగెల శ్రీనివాసరావు (బున్ని), మేకా లక్ష్మణరావు, పి.ఏ. గౌరిశంకర్, ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్, దేవు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోలిపాడ్యమి దీపాలు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : మండలంలోని ప్రతి శివాలయం చెంతన ఉన్న నదులు, కాలువలలో శుక్రవారం తెల్లవారుజామున మహిళలు స్నానమాచరించి నది ఒడ్డున దీపాలు వెలిగించి, నది కాలువల్లో దీపాలు వదిలారు. కార్తీక మాసంలో ప్రతిరోజు దీపం వెలిగించినవారు పోలి పాడ్యమి రోజు 33 ఒత్తులు వెలిగించి నదులలో వదలడం జరిగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో గంగమ్మను ప్రార్థించారు. అనంతరం మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. రాజవొమ్మంగి శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, లబ్బర్తి, తాళ్లపాలెం, అమ్మిరేకుల, కుంతీదేవి వాకా, వాతంగి, రాజవొమ్మంగి గ్రామాలలో శివాలయాలలో భక్తులు పూజలు నిర్వహించారు.

# నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలి




– ఏకలవ్య పాఠశాల సందర్శించిన ఐటీడీఏ పివో

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశించారు. మారేడుమిల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు తయారుచేసి అందజేయాలని, అదేవిధంగా ప్రతీరోజు కాచి చల్లార్చిన త్రాగునీరు విద్యార్థులకు అందజేయాలన్నారు.

పాఠశాలలో ఏ విధంగా ఆహార పదార్థాలు తయారు చేయుచున్నది వంటశాల ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ఆహార పదార్థాలు పరిశీలించి ప్రాజెక్ట్ అధికారి రుచి చూడడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలోపారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. అనంతరం ఆకుమామిడికోట గ్రామంలోని వారపు సంతను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఆకుమామిడికోట పరిసరాల గ్రామాల నుండి సంతకు ఎన్ని గ్రామాల ప్రజలు వచ్చేది, సంతలో ఏ నిత్యావసర వస్తువులు విక్రయిస్తున్నది ఆయన ఆరా తీశారు.

సంతలో క్వాలిటీ నిత్యావసర సరుకులు అమ్మాలన్నారు. సంతలోని దుకాణాలలో సామాన్లు ఆయన పరిశీలించారు. సంతకు వచ్చిన గిరిజనులతో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఇంజనీర్ చైతన్య, ఎంపీడీవో కిషోర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఏసుబాబు ఉన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్

– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




రావులపాలెం,మేజర్‌న్యూస్ : ప్రజా దర్బార్ వేదికగా ప్రజల సమస్యలను తెలుసుకుని,సత్వరమే వాటి పరిష్కారానికి కృషిచేస్తు న్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ వినతులను అందజేశారు. తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 312 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

# దువ్వ నెం.3 పాఠశాల నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ



**–మనబడి–మన భవిష్యత్తు నిధులు**
**రూ.43.72 లక్షలతో భవన నిర్మాణం**
**–స్కూలు నిర్మాణానికి కృషిచేసిన మాజీ హెచ్‌ఎం జి అనురాధను అభినందించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ**

పెరవలి,మేజర్ న్యూస్ : దువ్వ నెం.3 పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని నవంబర్ 21వ తేదీ శుక్రవారం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ భవనాన్ని మనబడి–మన భవిష్యత్తు నిధులు రూ 43.72 లక్షలతో నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతిస్తుందని మన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాశాఖ కొత్తవరవడితో ముందుకు దూసుకు వెళ్తుందని దేశ విదేశాలకు చెందిన అగ్రగామి విద్యాసంస్థలు మన రాష్ట్రానికి వస్తున్నాయంటే అది తమ ప్రభుత్వంపై తమ అధినేత చంద్రబాబు పై నమ్మకంతో మాత్రమేనని అన్నారు. ఈ పాఠశాలకు నూతన భవనం నిర్మించేందుకు అన్ని విధాల సహకరించి అహర్నిశలు కష్టపడి నిర్మాణానికి కృషిచేసి ఇక్కడి నుండి బదిలీపై ఖండవల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన అప్పటి స్కూలు ప్రధానోపాధ్యాయురాలు జి.అనురాధను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల విద్యాశాఖ అధికారి డిమురళి సత్యనారాయణ, స్కూలు ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు టి సర్వేశ్వరరావుతో పాటు కూటమి నాయకులు, ఇతర అధికారులు, పాఠశాల కమిటీ నెంబర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆక్వా రైతుగా కుందుల సత్యనారాయణ



పెరవలి,మేజర్‌న్యూస్ : ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా రాజమండ్రిలో నవంబర్ 21వ తేదీ శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో ఆక్వా పరిశ్రమలో ఉత్తమ రైతుగా గుర్తించి పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన ఆక్వా రైతు కుందుల సత్యనారాయణకు ఉత్తమ ఆక్వా రైతుగా అవార్డు ప్రశంసాపత్రం బహుకరించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుచ్చియ్యచౌదరి చేతుల మీదుగా కుందుల సత్యనారాయణ ఈ అవార్డు అందుకున్నారు. ఈకార్యక్రమంలోజిల్లా మత్స్యశాఖ జెడినిర్మలకుమారి ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాజప్ప చేతుల మీదుగా గృహ నిర్మాణ మంజూరు పత్రాల పంపిణి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గంలో గృహ నిర్మాణ మంజూరు పత్రాలు ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని, హౌసింగ్ డి.ఇ. సువర్ణరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ శనివారం ఉదయం 11 గంటలకు పెద్దాపురం పట్టణంలో స్థానిక పాశిల వారి వీధిలో గల వెలమ కమ్యూనిటీ హాలు నందు ఈ గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అర్హులైన సామర్లకోట పట్టణం 154, పెద్దాపురం పట్టణం 142 లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, హౌసింగ్ పిడి సత్యనారాయణ, ఇఇ ఎల్.శ్రీనివాస్, హౌసింగ్ అధికారులు, సిబ్బంది, లబ్దిదారులు పాల్గొననున్నారని డిఇ సువర్ణరాజు తెలిపారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా దర్బార్ -ఎమ్మెల్యే



జగ్గంపేట, మేజర్ : ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు వ్యాఖ్యానించారు. శుక్రవారం జగ్గంపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. అందరి సమస్యలు ఓపికగా వింటూ ఎమ్మెల్యే వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తానుఎప్పుడు ముందుంటా నన్నారు. ప్రజా దర్బార్ వేదికను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం20 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజ సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర టీం ద్వారా నియమించి ఎప్పటికప్పుడు జగ్గంపేట నియోజవర్గ సమస్యలు ప్రభుత్వానికి నివేద ఇస్తారని అన్నారుఈ కార్యక్రమంలో ఆదపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కన్నబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, సుంకవిల్లి రాజు, పాండ్రంకి రాంబాబు, అనుకుల శ్రీకాంత్, చింతల రవికాంత్, కంచుమర్తి రాఘవ, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, మారిశెట్టి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## ఖండవల్లి సొసైటీ సీఈవో రమణకు ఉత్తమ సేవా అవార్డు



పెరవలి, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చిన ఖండవల్లి సొసైటీ సీఈఓ పి.వి.రమణ కు జిల్లా సహకార అధికారి ముళ్ళపూడి వెంకట రమణ చేతుల మీదగా నవంబర్ 21వ తేదీ శుక్రవారం రాజమండ్రి లో జరిగిన ఒక కార్యక్రమంలో ఉత్తమ అవార్డును అందించారు. తనకు ఈ అవార్డుమే పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను అందజేస్తారని ఖండవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈఓ పివి రమణ మేజర్ న్యూస్ కి తెలియజేసారు. ఉత్తమ పనితీరు అవార్డు పొందిన ఖండవల్లి సీఈవో రమణ కి సొసైటీ ఛైర్ పర్సన్ భూపతిరాజు రవివర్మ, సభ్యులు అనుకూల శ్రీనివాస్, పెరవలి మండలం తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, ఇతర గ్రామస్తులు, సొసైటీ సభ్యులు, రైతులు అభినందించారు.

# కూటమి అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు



- ప్రభుత్వ భాగస్వామ్యంతోనే పిపిపి అమలు
- విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించింది వైసీపీ కాదా..?
- వైసిపి తీరుపై మండిపడ్డ ఏఎంసీ చైర్మన్ రిశ్వంత్ రాయ్, కూటమి పార్టీ నాయకులు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వైఎస్ఆర్సిపి చేస్తున్న ఆరోపణలు పై ఏఎంసీ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్, రామచంద్రపురం కూటమి పార్టీ నాయకులు మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం సాయంత్రం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, ఎస్.కే.పి.పి.ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, కాటే సుబ్రహ్మణ్యం, కంచుమర్తి బాబురావు, కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, దంగేటి గౌరీ శంకర్ తదితరులు మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిస్వంత రాయ్, కూటమి పార్టీ నాయకులు కాటే సుబ్రమణ్యం లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైసిపి విమర్శలు చేస్తుందని విమర్శించారు. విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. మెడికల్ కళాశాలలు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పిపిపి విధానంలో) ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య విద్య అందేలా కృషి చేస్తుంటే, వైసీపీ అవగాహన లేకుండా విష ప్రచారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 750 సీట్లుకు గాను కేవలం 375 సీట్లు మాత్రమే ఇచ్చారనీ, మిగిలిన సీట్లు అమ్మేసుకున్నారని ఆరోపించారు. బీసీలకు 44 సీట్లు గాను 22 సీట్లు, ఎస్సీలకు 22 సీట్లకు గాను కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ పిపిపి విధానానికి చట్టబద్ధత ఉందని, చట్టబద్ధత లేదని నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు. మంచి మాటలు చెప్పడానికి స్థాయి, పదవులు అవసరం లేదన్నారు. మంత్రి సుభాష్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కులరాజకీయాలకు తెర తీయడం హాస్యాస్పదమన్నారు. మంత్రి సుభాష్ ప్రజలచే అత్యధిక మెజార్టీతో ఎన్నుకోబడిన ప్రజానాయకుడని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరి కాదన్నారు. పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ మాట్లాడుతూ పిపిపి విధానం ఇప్పుడు కొత్త కాదని, గతం నుంచి ఉందన్నారు. ఎయిర్ పోర్ట్‌లు, మెట్రో స్టేషన్లు, జాతీయ రహదారులు కూడా గతం నుంచి ఈ విధానంలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. వనుం వీరబ్రహ్మం మాట్లాడుతూ కూటమి అభివృద్ధి, సంక్షేమంపై ప్రశ్నించే అవకాశం లేక ప్రజలకు మేలు జరిగే పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానాలపై మాట్లాడడం సరికాదన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో అన్ని అమలు చేసామన్నారు. అనతి కాలంలోనే నియోజవర్గంలో రూ.140 కోట్లతో అభివృద్ధి జరిగిందని, వీటిపై చర్చకు సిద్ధమన్నారు. దంగేటి గౌరీ శంకర్ మాట్లాడుతూ మిగిలిన రాష్ట్రాల్లో కూడా పిపిపి విధానం అమల్లో ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ, పేదలకు త్వరితగతిన వైద్య విద్య అందేలా కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురద చల్లడం సరికాదన్నారు. ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ఎట్టి పరిస్థితులలో అడ్డుకోలేరని, ముఖ్యంగా వైద్య విద్యను పేదలకు దక్కకుండా చేసే ప్రక్రియను సహించబోమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు కవల నానాజీ, కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, టేకుమూడి సత్యనారాయణ, గుబ్బల వెంకటరమణ, కట్ట నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత - ఎంపీడీఓ రామన్



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : గ్రామాలను పరిశుభ్రంగా వుంచడం మనందరి బాధ్యత అని ఎంపీడీఓ బి. కె.ఎస్.ఎస్. వెంకట్ రామన్ అన్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత, కుటుంబాలు, గ్రామస్తులు అవగాహనతో ముందుకు వచ్చినపుడే ప్లాస్టిక్ రహిత గ్రామ లక్ష్యం సాధ్యమవుతుంది అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యం, మనమందరం కలసికట్టుగా కృషిచేస్తే మన గ్రామాన్ని పరిశు భ్రమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలం అని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లొల్ల గ్రామ పంచాయతీ ఎస్‌డబ్ల్యూపిఎస్ షెడ్డు పరిసరాల్లో గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులు సమన్వయంతో చెత్త కుప్పలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమలలో సర్పంచ్ కాయల జగన్నాథం, డిప్యూటీ ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, పరిపాలనాధికారి వి.రామస్వరూప్, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులు పాల్గొన్నారు.

# విద్యార్థులే...ఉపాధ్యాయులైన వేళ

- స్వయం పాలనలో విద్యార్థుల ప్రతిభ
- సెల్ఫ్ టీచింగ్ పోటీలు

ఎటపాక,మేజర్‌న్యూస్ : గురుతర బాధ్యతల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు. ఒక్కరోజు గురువులుగా విధులు నిర్వర్తించడంలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సందడి నెలకొంది. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం పాలన (సెల్ఫ్ టీచింగ్) వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ లో పాఠ్యాంశాలు బోధించారు. ఉపాధ్యాయులుగా బోధించిన వారంతా ప్రత్యేక వస్త్ర ధారణతో పాఠశాలకు రావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిజిటల్ పద్ధతిలో బోధన చేయడం వల్ల ఆసక్తిగా ఉంటుందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు అనుభవాలు పంచుకున్నారు. ఒక్కరోజు విధులు నిర్వహించడం వల్ల గురువులు ఎంత కష్ట పడుతున్నారో తెలిసిందన్నారు.ప్రతిరోజూ విద్యార్థులుగా ఎలా




ఉంటున్నామో గుర్తించినట్లువిద్యార్థులు తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో స్వరాజ్యలక్ష్మి, లక్ష్మి, నాగేశ్వరావు, ప్రవీణ్ కుమార్,సత్యనారాయణ,అర్జున్,అనిత,సీతమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామదేవతను దర్శించుకున్న సినిమా టీమ్



అనపర్తి, మేజర్ న్యూస్ : మండ లంలోని రామ వరం గ్రామ దేవత బాపనమ్మ తల్లి అమ్మవారిని శుక్రవారం ధర్మో రక్షితి రక్షితః సినిమా యూనిట్ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సినిమా దర్శకు లు కట్టా శ్రీకర ప్రసాద్ మాట్లాడుతూ రామవరం గ్రామదేవత బాపనమ్మ తల్లి శక్తి స్వరూపిని అని, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా పేరుందని మేము తెరకెక్కిస్తున్న ధర్మో రక్షతి రక్షిత చిత్రం విజయవంతం కావాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నడ నటి చైత్రా శివన్న, చిత్ర నిర్మాతల్లో ఒకరైన ప్రసాద్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. జగపతిబాబు, రావు రమేష్, బ్రహ్మాజీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం చివరి షెడ్యూల్‌ను ఈ నెలలో పూర్తి చేసి, జనవరి - ఫిబ్రవరిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బెళ్ల శ్రీనివాసరెడ్డి (బొచ్చు శ్రీను), మల్లిడి సురేంద్ర రెడ్డి, కొండపల్లి సత్యనారాయణ, సబ్బెళ్ల తిరపారెడ్డి, కర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లుపై శ్రద్ధ వహించండి

-సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి



గండేపల్లి, మేజర్ న్యూస్ : గ్రామంలో ఇంటి పన్ను వసూలు పై శ్రద్ధ వహించి వసూలు చేయాలని సచివాలయ సిబ్బందికి స్థానిక ఎంపీడీవో కర్రి హరికృష్ణ సత్య రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధి ఉప్పలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శ మరియు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఇంటి పనులను త్వరితగతిన వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేని ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సిబ్బందిని హెచ్చరించారు. ముఖ్యంగా ఇంటి పన్నులు ఆన్లైన్ ద్వారా చెల్లించే విధంగా లబ్ధిదారులకు అవగాహన కలిగించి లబ్ధిదారుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి ముందుగా గ్రామంలోని ఇంటి పన్ను, మరియు కొళాయి పనులు, ఎంత శాతం వసూళ్లు అయింది రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట డిప్యూటీ ఎంపీడీవో, మరియు చర్పలే సిబ్బంది ఉన్నారు

# పౌర సేవల మెరుగుదల కీలకం

-ఎంఎల్ఎస్ పాయింట్, రైతు సేవా కేంద్రాల తనిఖీ

-ఆర్డీవో ద్వారా రికార్డుల సమగ్ర పరిశీలన



రాజమ హేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ శుక్రవారం కొరుకొండ గ్రామంలోని ఎంఎల్ఎస్ పాయింట్లు పరిశీలించారు. లబ్ధిదారులకు నిత్యావసర సరుకుల పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నదని నిర్ధారించేందుకు స్టాక్ లభ్యత, పంపిణీ విధానాలు, స్టాక్ రిజిస్టర్ ఆధారంగా కేంద్రం మొత్తం నిర్వహణను ఖచ్చితంగా పరిశీలించినట్లు తెలిపారు. తదుపరి గాదల గ్రామంలో ఉన్న లిరైతు సేవా కేంద్రంను సందర్శించి మాయిశ్చర్ మీటర్ పనితీరు, ట్రక్-షీట్ తయారీ విధానాలు, కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. రైతులకు సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.సుస్వాగతం, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.